


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

04 మంగళవారం ఆగస్టు 2026 పేజీలు: 3





# ఐపీఎస్‌గా ఆయేషా ఫాతిమా

**సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)**

తెలంగాణ కేడర్ నుండి నేరుగా నియమితులైన తొలి ముస్లిం మహిళా ఐపీఎస్ అధికారిగా ఆయేషా ఫాతిమా నిలిచారు. ఆమె తన ఐటీ ఉద్యోగాన్ని వదిలిపెట్టి, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 184వ ర్యాంకు సాధించి ఈ ఘనతను అందుకున్నారు.

## ఉదయ సముద్రం చెరువుపై చేపల పెంపక నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలి



**నల్గొండ-ఆగస్టు 3( సత్య నిష్ఠ) :** నల్గొండ జిల్లాలోని చారిత్రాత్మకమైన పానగల్లు ఉదయ సముద్రం చెరువుపై దశాబ్దాలుగా కొనసాగుతున్న చేపల పెంపకపు నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు (TRMS) మరియు తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్.వి. రమణ ముదిరాజ్ ఆధ్వర్యంలో నేడు నల్గొండ జిల్లా కలెక్టర్ గారికి ప్రజావాణిలో అధికారికంగా వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపల వేటపై నిషేధించబడిన7 చెరువులలో (పానగల్లు ఉదయ సముద్రం, చేపూర్, ముప్పారం, మాదారం, కనగల్లు, ఎడవెల్లి గ్రామానికి చెందిన ఎర్ర సముద్రం, వాయిల సింగారం) ప్రభుత్వం పానగల్లు మినహా మిగతా 6 చెరువులపై నిషేధాన్ని ఎత్తివేసిందని తెలిపారు. ఆ చెరువుల్లో మత్స్యకారులు ఉపాధి పొందుతుంటే, నల్గొండ పట్టణ సమీపంలోని ఉదయ సముద్రంపై మాత్రం నేటికీ నిషేధం కొనసాగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జలాశయంలో చేపల పెంపకానికి అనుమతి ఇస్తే, స్థానిక ముదిరాజ్, బెస్త మత్స్యకార కుటుంబా లకు ప్రత్యక్షంగా ఉపాధి లభించడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన చేపలు సరసమైన ధరల్లో లభిస్తాయని వారు స్పష్టం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉదయ సముద్రంపై నిషేధాన్ని తొలగించేలా తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్టబోయిన రమేష్ ముదిరాజ్, తోటరాజు చాగంటి రాము, బిళ్ళ కంటి కృష్ణ, నీలం గణేష్, లింగంపల్లి నవీన్, ఎలుగు పాండు తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### పేద, మధ్యతరగతి ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం:మట్టిపెల్లి సైదులు



**కోదాడ – ఆగస్టు 3, (సత్యనిష్ఠ),** నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకురావాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు. దేశంలో రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ వాటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, మట్టిపెల్లి సైదులు తీవ్రంగా విమర్శించారు. కోదాడలోని సుందరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ధరల పెరుగుదల కారణంగా పేదలు, వ్యవసాయ కార్మికు లు, అసంఘటిత రంగ కార్మికులు, చిన్న ఉద్యోగులు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వంట నూనె, పప్పు ధాన్యాలు, బియ్యం, కూరగాయ లు, పాలు, గుడ్లు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య కుటుం బాల నెలవారీ బడ్జెట్ పూర్తిగా దెబ్బ తింటోందని పేర్కొన్నారు. ప్రజల ఆదా యంపెరగక పోయినా ఖర్చులు మాత్రం రోజు రోజుకు పెరుగుతు న్నాయని, దీనివల్ల కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలు, బస్సు చార్జీలు, విద్య, వైద్యం, గృహ అద్దెలు, ఇతర సేవల ఖర్చులు కూడా భారీగా పెరగడంతో ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వాలు ఎటువంటి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని, కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరే విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మ రిస్తున్నాయని విమర్శించారు.నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా పౌర సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని, పేద కుటుంబాలకు రేషన్ ద్వారా మరిన్ని నిత్యావసర వస్తువులను అందించాలని కోరారు. వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, పేద మరియు మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు కనీస వేతనాలను పెంచాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. ధరల నియంత్రణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ప్రజలకు ఉపశమనం కల్పించకపోతే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని మట్టిపెల్లి సైదులు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జంగపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## "తాత సమస్య వింటున్న" జిల్లా కలెక్టర్ తేజస్



**సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్) :** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 59 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 10, డిపిఓ 7, డి ఏం అండ్ హెచ్ ఓ 6, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 117 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్, డిపిఓ యాదగిరి జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# 23న, ముత్యాలమ్మ తల్లి బోనాలు పండుగ



కోదాడ – ఆగస్టు 3 (సత్యనిష్ఠ), కోదాడ పట్టణంలో శ్రావణ మాసం రెండో ఆదివారం ఈనెల 23న వేడుకల నిర్వహణకు నిర్ణయం చేశామని, ముత్యాలమ్మ , రైతు కమిటీల సమక్షంలో సన్నాహక సమావేశం నిర్వహించామని, ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ కమిటీ, రైతు కమిటీ కలిసి అత్యంత వైభవంగా నిర్వహించాలని సభ్యులు నిర్ణయించారు. సోమవారం పట్టణ పెద్దల సమక్షంలో కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణ ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, పట్టుచీరలు పెట్టి తమ మొక్కుబడులు చెల్లించుకోవాలని కోరారు. ఈ బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# చిలక బాలకృష్ణ జన్మదిన వేడుక



కోదాడ – ఆగస్టు 3 (సత్యనిష్ఠ),భారతీయ జనతా పార్టీకి అంకిత భావంతో సేవలు అందిస్తూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలక బాలకృష్ణ కి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేస్తూ నడిగూడెం మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. మీరు సంపూర్ణ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, ఆనందం, విజయాలతో, ప్రజా సేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాము. ఈ జన్మదిన వేడుకలలో నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, మండల ఉపాధ్యక్షులు బండారు శోభారాణి, మండల యువ మోర్చా అధ్యక్షులు చెన్న కేశ గోపాల కృష్ణ, మండల కార్యదర్శి గట్టికొప్పుల గోపిరెడ్డి, మండల సీనియర్ నాయకులు ముప్పా నరసింహారావు, బీరవెల్లి గోపాల్ రెడ్డి తదితరులు చిలక బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి పేదల ఇంటి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాన్ని ఆపాలి

- బూడిద సురేష్ ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు



మర్రిగూడ-సత్యనిష్ఠ: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కుదాబక్షపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖుదాబక్షపల్లి గ్రామానికి చెందిన బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన 188 గజాల ఇంటి స్థలాన్ని అక్రమంగా స్వాధీనపరచుకొని మహిళా సమైక్య భవన నిర్మాణం జరపాలని ప్రయత్నించగా ఇంటి స్థలం యజమానులు అడ్డగించి మా స్థలంలో ఏ విధంగా ఈ నిర్మాణం చేస్తారు చేయకూడదని అనేకమార్లు మండల అధికారులు దృష్టికి సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లినారు అయినా పట్టించుకోకుండా నిర్మాణం చేపట్టాలని చూస్తూ ఎవరైతే మా స్థలంలో నిర్మాణం జరపొద్దని కోరుతున్నారో వారి పైననే అధికార బలాన్ని ఉపయోగించి తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం న్యాయం కాదని వారన్నారు రెండు దఫాలుగా మండల పరిషత్ ఎంపీ ఓ మరియు మండల తహసిల్దార్ ఏదైతే వివాదం జరుగుతున్న స్థలం ఉన్నదో ఎక్కడికి వచ్చి విచారణ చేయగా ఆ స్థలం పూర్వకాలము నుండి వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వారిదేనని గ్రామ ప్రజలు మరియు పెద్దలు విచారణలో చెప్పడం జరిగింది. అయినా ఆ స్థలాన్ని వివాదం చేస్తూ నిర్మాణం చేపట్టాలని చూడడం సరైనది కాదని అన్నారు విచారణలో ప్రజలు చెప్పిన విషయాలను కాకుండా అధికారులను మేనేజ్ చేస్తూ వారి నుండి తప్పుడు రిపోర్టును (సమాచారాన్ని) జిల్లా అధికారులకు పంపుతూ ఎవరైతే నిజమైన లబ్ధిదారున్నారో వారికి నష్టం చేసే ప్రయత్నం గ్రామ సర్పంచ్ మరియు అధికారులు చేస్తున్నారు నాయకుల మాటలు విని తప్పుడు రిపోర్టులు జిల్లా అధికారులకు ఇచ్చే ప్రయత్నాన్ని ఆపి ఎవరైతే నిజమైన లబ్ధిదారులు ఉన్నారో ఆ స్థలాన్ని వారికి చెందే విధంగా చూసే బాధ్యత వారి పైన ఉన్నది అన్నారు సంతకాలు ఫోర్జరీ చేశారని ఏ వ్యక్తి పైన అయితే కేసులు పెట్టారో కనీసం ఆ వ్యక్తి తన పేరు కూడా తను రాయలేని పరిస్థితి ఉంది అలాంటి ఏమి తెలియని వ్యక్తులపైన ఫోర్జరీ చేశాడనే కేసులు పెట్టడం దుర్మార్గం అక్రమం ఈ విషయం పైన ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే విచారణ జరిపి నిజాలను నెగ్గు తేల్చాలని అన్నారు తన ఇంటి స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టాలని చూస్తున్న వ్యక్తులు అధికారుల పైన కోర్టుకు వెళ్ళగా కోర్టు వీరికి ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది ఆ యొక్క ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ మళ్లీ ఆ స్థలాన్ని ఆక్రమించాలని ఈరోజు కూడా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికి అయిన అధికారులు స్పందించి కోర్టు ద్వారా వచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ ను అమలు చేయాలని ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారికి న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము డిమాండ్ చేస్తూ ఉన్నాం. లేనిపక్షంలో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకూ అన్ని స్థాయిల్లో పోరాటం చేస్తామని వారు అన్నారు ఈ సందర్భంగా వారితోపాటు సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఇస్కిళ్లమహేందర్, సిపిఐ పార్టీ కుదాబక్షపల్లి గ్రామ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య సిపిఐ సీనియర్ నాయకులు ఎర్రజాల మహేందర్ సహాయ కార్యదర్శి యాదగిరి ఐ వై ఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ల అశోక్ పొట్టగిరి, జంగిలి వెంకన్న బొమ్మరగొని హనుమంతు గోగు శేఖర్ గోల్కొండ లింగం బాధితులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10.జరిగే జైల్ బరో కార్యక్రమం విజయవంతం చేయాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

మర్రిగూడ-సత్యనిష్ఠ : మర్రిగూడ మండల తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ సోమవారం సిఐటియు మండల కమిటీ సమావేశం నక్క నరసింహ అధ్యక్షతన జరిగింది ఆగస్టు 10.జరిగే జైల్ బరో కార్యక్రమం విజయవంతం చేయాలని సమావేశంలో తీర్మానం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ బరో.కార్యక్రమం సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆనాడు స్వాతంత్రం కోసం పోరాటం చేసి బ్రిటీష్ వారిని తరిమికొట్టినట్టుగా ఈ నరేంద్ర



మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్. విత్తన సవరణ చట్టాన్ని విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని అట్లాగే విబిజీ రాంజీ చట్టం రద్దు చేయాలని యువతకు ఉద్యోగాలు కల్పించాలని నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కార్మికులకు కనీస వేతనాలను 26,000 పెంచాలని వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జైల్ బరో.ఆగస్టు 10న జరిగే యుద్ధంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెరుమండ్ల మంజుల వంపు ముత్తమ్మ ఏరుకొండ లచ్చయ్య ఊరి పక్కన నరసింహ ఏపూరి ముత్తయ్య ఊరి పక్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం మల్లయ్య అసత్య ప్రచారాలు మానుకోవాలి

• ఏపూరి తిరపమ్మ సుధీర్



కోదాడ – ఆగస్టు 3 (సత్యానిష్ఠ), సూర్యాపేట జిల్లా నుండి ప్రాతి నిధ్యం వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లను విమర్శిస్తే సహించేది లేదనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాటల నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొక్కా బిక్షపతి తదితరులు కలసి కరివిరాల మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం నా నేతలు పరిశీలించారు. మల్లయ్య యాదవ్ చేసిన అసత్యపు ఆరోపణలు మానుకోవాలని, తప్పుడు ఆరోపణలు సరి కాదన్నారు. సోమవారం నడిగూడెం మండలంలోని కరివిరాల ఆదర్శ పాఠశాలలో మొక్క బిక్షపతి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి మధ్యాహ్న భోజనము, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీ లించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణపై సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హాస్టల్ విద్యార్థు లకు, మధ్యాహ్న భోజనం నిర్వహణకు మెస్ చార్జీలు పెంచి, మెనూ ప్రకారం చక్కటి నాణ్యమైన భోజనం అందిస్తున్నారని మధ్యాహ్న భోజనం పై అబద్ధపు ప్రచారం చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన ఉనికిని కాపాడుకోవడం కోసం పాఠశాలలో రాజకీయాలు చేయటం తగదన్నారు. కోదాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ దంపతులపై, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణ చేస్తే తగిన బుద్ధి చెబుతా మన్నారు. కరివిరాలకు మోడల్ స్కూల్ మంజూరు చేపించిన ఘనత కూడా ఉత్తమ్ దంపతుల కే దక్కుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మొక్కా బిక్షపతి మాట్లాడుతూ బొల్లం మల్లయ్య యాదవ్ తన సొంత గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ కు ఆయన చేసింది ఏమీ లేదని, కనీసం సొంత గ్రామానికి ఆర్టీసీ బస్సు కూడా మంజూరు చేయ లేదని విమర్శించారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి, మోడల్ స్కూల్ కు ప్రత్యేక బస్ సర్వీస్ కల్పించా లని, బీసీ బాలుర హాస్టల్ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి , కరివిరాల గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్, వేణుగోపాలపురం గ్రామ సర్పంచ్ వేల్పుల సోమయ్య, నారాయణ పురం (కోడిపుంజుల గూడెం) గ్రామ సర్పంచ్ అట్లూరి పుష్ప నాగేదర్ రెడ్డి, నడిగూడెం మండలం మాజీ వైస్ ఎంపీపీ, గుండు శ్రీను, వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పందిరి వెంకటరెడ్డి, బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్, కాసాని శివ, మాజీ నడిగూడెం జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారావు స్వామి, భారీ వెంకన్న, పల్లపు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, కత్తి విజయ్, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుడు రామయ్య , హుస్సేన్, జానీ, రమేష్, మహేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు

# సిపిఎం నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 6వ వర్ధంతి

• ఘనంగా నివాళులు



**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్.పురం మండలంలోని సున్నవారిగూడెంలో మాజీ ఎమ్మెల్యే, సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి సున్నం రాజయ్య 6వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సున్నవారిగూడెంలోని స్తూపం వద్ద మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది.కార్యక్రమం ప్రారంభంలో సున్నం రాజయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎంపిపి కారం లక్ష్మి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలుపెరగని ప్రజాపోరాట యోధుడు సున్నం రాజయ్య ?ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య హాజరై మాట్లాడారు. సున్నం రాజయ్య శాసనసభ్యుడిగా మూడు పర్యాయాలు ప్రజలకు సేవ చేశారని కొనియాడారు. ఆయన తన పదవీ కాలంలో గిరిజన, గిరిజనేతర ప్రజల భూమి హక్కుల కోసం, పోడు భూముల సమస్యలపై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తుచేసుకున్నారు. "నేడు ఏజెన్సీ ప్రాంతాల్లో మనం అనుభవిస్తున్న రహదారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర మౌలిక వసతులు సున్నం రాజయ్య గారు చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితమే. ఆయన చేసిన నిష్కల్మషమైన ప్రజా సేవలు ఎప్పటికీ మరువలేనివి. రాజయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి" అని వి. వెంకటేశ్వర్లు, వి. కృష్ణయ్య పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఇళ్లు, భూములు కోల్పోతున్న నిర్వాసితుల తరపున నిలబడి, వారికి సరైన పరిహారం అందేలా సున్నం రాజయ్య అలుపెరుగని పోరాటాలు చేశారని నాయకులు కొనియాడారు. చివరి శ్వాస వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యలపైనే ఆయన పోరాటం సాగించారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులకై రాజయ్య నిరంతరం కృషి చేశారన్నారు. గతంలో యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చర్చలు జరిపి, అటవీ హక్కుల చట్టాన్ని సాధించడంలో సున్నం రాజయ్య, మీడియం బాబూరావు గారి పాత్ర ఎంతో కీలకమైనదని గుర్తుచేశారు. సున్నం రాజయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క సిపిఎం కార్యకర్త పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు కొన్నవరం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు మడకం నాగమణి, కూనవరం మండల కార్యదర్శి బాబు బుర్రయ్య ఎటపాక మండల కార్యదర్శి కాకా అర్జున్ , వి ఆర్ పురం మండల నాయకులు పంకు సత్తిబాబు కారం సుందరయ్య, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎం పి టి సి ప్రదీప్ కుమార్, తోడంరాజు, కారం సత్తిబాబు, పులి బుజ్జి, వల్లాది రమేష్, సిరప్ తాతబాబు, తుర్రం బాబురావు, చిక్కాల రామారావు, జల్లి సత్యానారాయణ యుటిఎఫ్ నాయకులు సోడి నాగేశ్వరావు రామకృష్ణ, కుటుంబ సభ్యులు రాజయ్య గారి తల్లి కన్నమ్మ రాజా గారి సతీమణి సున్నం సుక్కమ్మ కొడుకు చంద్రావు సీతారామరాజు లక్ష్మి స్వరాజ్యం వివిధ మండలాల నుంచి కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మానులో యూజీ, పీజీ ప్రవేశాలకు అవకాశం



• నల్గొండ స్టడీ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఎస్ కే ఆర్ అన్సారి

**నలగోడ ఆగస్టు 3( సత్యనిష్ఠ ):** తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం విద్యార్థులకు హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మాను)లో 2026-27 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు మాను స్టడీ సెంటర్ నల్గొండ సమన్వయకర్త డా. ఎస్.కె.ఆర్. అన్సారీ తెలిపారు. విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో బి.ఏ. (ఆనర్స్), బి.కాం, బి.ఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పీజీ విభాగంలో అరబిక్, ఉర్దూ, చరిత్ర, ఇంగ్లీష్, హిందీ, ఇస్లామిక్ స్టడీస్‌లో ఎం.ఏ. కోర్సులకు ప్రవేశాలు ఉంటాయని తెలిపారు. అలాగే జర్నలిజం, ఇంగ్లీష్ బోధన, బాల్య సంరక్షణ--విద్య, పాఠశాల నాయకత్వం, ఉపాధి నైపుణ్యాలు, ఉర్దూ డిప్లొమా కోర్సులతో పాటు ఉర్దూ మాధ్యమం ద్వారా ఇంగ్లీష్ ప్రావీణ్య ధ్రువపత్ర కోర్సులు కూడా అందిస్తున్నట్లు వివరించారు. ప్రవేశాల ప్రక్రియ, కోర్సుల ప్రత్యేకతలు, విద్యార్థులకు లభించే అవకాశాలపై విశ్వవిద్యాలయ ప్రాంతీయ సంచాలకులు డా. మజహర్ ఖాద్రీ, క్యూ డైరెక్టర్ డా. సమీ సిద్దిఖీ, సహాయ సంచాలకులు డా. అమాన్ అబేద్ తదితరులు నిర్వహించిన సమావేశంలో అవగాహన కల్పించినట్లు అన్సారీ తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ను ఆవిష్కరించారు ఆసక్తి ఉన్న విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు9848514312 సంపాదించాలని తెలిపారు.